# భారతీయం.. గిరిజనం


**ప్రపంచ మానవాళికి దిశాదర్శనం చేసిన భారతీయ సంస్కృతి అతిప్రాచీనమైనది.భారతదేశంలో ప్రకృతి మాత వడిలో జీవించిన ప్రజలు అన్ని రంగాల్లో రాణించారు. ప్రకృతిలో ఒక భాగంగా జీవించిన ఇక్కడి ప్రజలంతా ఒకానొకప్పుడు అందరూ వనవాసులే, గిరిజనులు అనవచ్చు. తర్వాత కాలంలో జనవదాలలో ఉండినవారు నెమ్మదిగా అడవుల ను నరికి గ్రామాలను నిర్మించుకుని గ్రామవాసులు గానూ, పట్టణాలను నిర్మించుకొని నగరవాసుల గానూ మారిపోయారు. ప్రకృతి మాత ను నమ్ముకొని అక్కడే ఉంటూ జీవనం సాగిస్తున్న వారు వనవాసులుగా పిలువ బడుతున్నారు. కనుక వనవాసి, గ్రామవాసులు, నగరవాసులు అంతా కలిస్తేనే భారతవాసి అవుతారు. అందరూ భరతమాత బిడ్డలే. అనాదిగా ఇక్కడి ప్రజల స్వేచ్ఛా జీవులు. బయటివారి పెత్తనాన్ని ఎప్పుడూ వీరు ఒప్పుకోలేదు. అందుకే గ్రీకు రాజు అలెగ్జాండర్‌ను తిప్పి కొట్టడం లో పురుషోత్తముని సేన, రాణాప్రతాప సింహుని సేనాపతి రాణాపూంజాభీల్ నాయకత్వంలో భిల్లులు, ఛత్రపతి శివాజీ ధర్మ రక్ష పోరాటంకై సహకరించిన వీరంతా గిరిజన వీరులు.**

శ్రీ రాముడు నదిని దాటించిన నిషాద రాజు గుహుడు, సేతు నిర్మాణం చేసిన నలుడు, నీలుడు, అతి గొప్ప విలుకాడైన ఏకలవ్యుడు, ప్రాగ్జోతిషపురం (నేటి అస్సాం) రాజు భగదత్తుడు, ఆనాటి అస్సాం రాజు దేవివర్మ రాజ్యం రాజ్యపటంలో నేటి చైనాలోని సగభాగం వరకు వుంది. త్రిపుర రాజా దేవ వర్మ పై ఢాకా నవాబు దాడి చేస్తే, త్రిపుర సైనికులు కొండల్లో ఉండి గెరిల్లా యుద్ధం చేసి, నవాబు ప్రారద్రోలారు. అప్పటినుండి త్రిపుర స్వతంత్ర రాజ్యంగా వుంది. 1618 సంవత్సరంలో త్రిపురలోని త్రిపురేశ్వరీ మందిరాన్ని లూటీ చేసి ధ్వంసం చేశారు. 3700 సంవత్సరాల క్రితం వన గిరిజనులు ఇనుమును నెల్ వీరుడు తయారు చేసినట్లు ఆధారాలున్నాయి.

> **చారిత్రక కాలం: ఉత్తర సరిహద్దుల్లో ఉన్న వనవాసులే శక, హూణ, గ్రీకు, ముస్లింల దురాక్రమణలు ది ఎదుర్కొన్నారు. తర్వాత జరిగిన అనేక స్వాతంత్ర్య పోరాటాల్లో వేలాది గిరిజన వీరులు బలి అయ్యారు. సోమనాథ్ మందిరం పై మొదట దాడి చేసిన గజని మహమ్మద్ ని ఎదురొడ్డిపోరాటం చేసిన బెగడాభీల్ బిల్లు తెగకిచెందిన గిరిజనుడు.**

బొందిలో ప్రాణం ఉన్నంతవరకు పోరాడుతానని ఆయన ప్రతిన బూనాడు. నేటి రారండో ప్రాంతంలో రోహతాస్గఢ్ (హరిశ్చంద్రుని పుత్రుని లోహితాస్యుడు రాజ్యం) రక్షణలో ఉ రావ్ తెగవారు ముందున్నారు. మహాకోసల్ వద్ద గోండ్వానా గఢమండల్ రాణి, రాజాదళపతిసింహ భార్య రాణి దుర్గావతి అక్బర్ సేనలతో పోరాడి కంటికి బాణం గుచ్చుకున్నందున వీరమరణం పొందింది. రాణా ప్రతాప్ మొగలులు పోరాడే సమయంలో సేనాపతి బిల్లు వీరుడు రాణాపూరజాభీల్ యుద్ధంలో మరణిస్తే ఆయన కుమారుడు దుర్గాభీల్ ఒక

> **ఆంగ్లేయుల ధనాగారం కొల్లగొట్టి బీదలకు పంచేశాడు. అతన్ని నాలుగు గుర్రాలకు కట్టి భాగల్పూర్ వీధుల్లో ఈడ్చుకువెళ్ళి, చెట్టుకు కట్టి, మేకులుకొట్టి అతి క్రూరంగా చంపారు ఆంగ్లేయులు. జార్ఖండ్‌లోని అలీపోత్ అనే గ్రామంలో బిర్సా ముండా ను పిలకకోసి, జంధ్యం తీసినందుకు ఆంగ్లేయుల పైన, మిషనరీల పైన పెద్ద తిరుగుబాటు జరిగింది.**



చేయి తెగిపోయిన తన అనుచరులతో కలిసి రాణాప్రతాప్‌ను 14 సంవత్సరాలు అడవుల్లో దాచి రక్షించాడు. చివరి హల్దీఘాట్ యుద్ధంలో రాణా గుర్రం చేతక్ కాలుకు గాయం అయ్యింది. ఆ సమయంలో ముగ్గురు బిల్లు సహాయంతో రాణా తప్పించు కోగలిగాడు.

1677 అక్టోబర్లో శివాజీ మహారాజ్ 10రోజులు శ్రీశైలం లో ఉన్నాడు. అక్కడి నుండి నంద్యాల, కడప, తిరుపతి మీదుగా శివాజీని సురక్షితంగా తమిళనాడులోని జింజికోటకు చేర్చిన చెంచు వీరులు చెన్నమల్లు, నడిపిమల్లు, పెద్దమల్లులు. 1878 లో బీహార్లో బాగల్పూర్ వద్ద ఆంగ్లేయుల వ్యతిరేకంగా ముక్తి ఆందోళన జరిగితే 388 మంది సంతాల్లు అసువులుబాశారు. వీర తిలకామాంజీ అనే గిరిజనుడు కలెక్టర్ అగస్తీస్ క్లీవేను బాణంతో కొట్టిచంపాడు. ఒరిస్సాలోని కందమాల్ జిల్లా చక్రబిసోయి, మహారాష్ట్రలో భీమా నాయక్,

> **తెలుగు రాష్ట్రాల్లో ఇటు నిజాం నిరంకుశ పాలన తో, అటు ఆంగ్లేయుల కుటిల పాలన తో పోరాడిన గిరిజన వీరులు నిర్మల్ రాజ్, రాంజీ గోండ్, ఆదిలాబాద్ జిల్లా జోడేఘాట్ వీరుడు కొమురం భీమ్, విశాఖ గోదావరి జిల్లాలో అల్లూరి సీతారామరాజు తో కలసి కోయలకు నాయకత్వం వహించిన గంటం దొర, మల్లుదొరలు ఉన్నారు.**

కర్ణాటకలో వెంకటప్పయ్య నాయక్, కేరళలో తలక్కల్ చందు వీరంతా స్వతంత్ర పోరాటాల్లో అగ్ర గామిగా నిలిచిన గిరిజన వీరులు.

> **వీర తిలకామాంజీ అనే గిరిజనుడు కలెక్టర్ అగస్తీస్ క్లీవేను బాణంతో కొట్టిచంపాడు. ఒరిస్సాలోని కందమాల్ జిల్లా చక్రబిసోయి, మహారాష్ట్రలో భీమా నాయక్, కర్ణాటకలో వెంకటప్పయ్య నాయక్, కేరళలో తలక్కల్ చందు వీరంతా స్వతంత్ర పోరాటాల్లో అగ్ర గామిగా నిలిచిన గిరిజన వీరులు.**

ఈశాన్య రాష్ట్రాల్లో నాగాలాండ్ లో జాదోనాంగ్, రాణి మా గైడిన్ల్యూ, మేఘాలయాలో సాంగ్స్ ఖాసీ నేత తీరతోసింహ్, అరుణాచల్ లో తాలిమ్ రకాలు ముఖ్యులు. 500 సంవత్సరాల్లో నిరంతర విదేశీ ఆక్రమణలు, అత్యాచారాలు కారణంగా ఈశాన్య ప్రజలు కొందరు మతం మారారు. కానీ తమ అస్తిత్వానికి, సంస్కృతికి దెబ్బ తగులుతుందని గుర్తించాక స్వధర్మానికి తిరిగి వచ్చారు. ఇలా భారతదేశ చరిత్ర అంటేనే గిరిజనుల చరిత్ర.



---

**సింధు జలాల ఒప్పందం జరిగి ఇప్పటికీ 65 సంవత్సరాలు గడిచాయి. ఆనాటికీ, ఈనాటికి వాతావరణంలో, సింధు నదీ వ్యవస్థలో వర్షపాతం, హిమ-పాతం, నీటి లభ్యత, నీటి వినియోగం, హిమాలయ పర్యావరణంలో, భూవినియోగంలో, ఇతర సంబంధిత అంశాలలో తీవ్రమైన మార్పులు చోటు చేసుకున్నాయి.**

# నెహ్రూది పొరపాటే..!

ధర్మ పరిరక్షణే ధ్యేయంగా..
సంస్కృతిని కాపాడే లక్ష్యంగా..
మన ఔన్నత్యాన్ని పెంచేలా..
మన ఔచిత్యాన్ని చాటేలా..
తెలుగు చరిత్రలోనే తొలిసారి..
ధర్మం కోసం అక్షర తపస్సు చేస్తూ..
తెలుగు ప్రజల కోసం వస్తున్నది..
"ఋషి తెలుగు దినపత్రిక"
'కురుక్షేత్రం' అన్న పేరుతో..
సంపాదకీయాన్ని తీసుకొస్తున్నది
ఆసక్తి కలిగిన రచయితలు..
ధర్మ పరిరక్షకులు..
ఈ అక్షర యజ్ఞంలో
పాలుపంచుకోవాలని విజ్ఞప్తి.
కురుక్షేత్రం పేజీ కోసం తమ
వ్యాసాలు పంపి
మరింత మందికి జ్ఞానాన్ని
ప్రసాదించాలని వినతి.
కాపాడుకుందాం
మన దేశాన్ని!
మన ధర్మాన్ని!!


ఒప్పందంలో భాగస్వాములుగా ఉన్న రెండు దేశాలలో కూడా రాజకీయ, సామాజిక, ఆర్థిక స్థితిగతుల్లో కూడా మార్పులు, ఊహించని పరిణామాలు సంభవించాయి. 1965, 1971, 1999లో పాకిస్థాన్‌తో మూడు యుద్ధాలు జరిగినా సింధు నది జలాల ఒప్పందం రద్దు కాలేదు. ఆ దిశగా చర్చ కూడా జరగలేదు. ఆ తర్వాత పాకిస్థాన్ భూభాగం నుంచి ఇస్లామిక్ ఉగ్రవాద కార్యకలాపాలు, దాడులు తీవ్రం అయ్యాయి. పాకిస్తాన్లో తిష్ట వేసి కూచున్న ఇస్లామిక్ ఉగ్రవాద సంస్థలు ముంబై, పఠాన్ కోట్, పార్లమెంట్, ఉరి, పుల్వామా తదితర దాడులకు పాల్పడ్డాయి. 2025 ఏప్రిల్ 22న పహల్గాంలో మత ప్రాతిపదికన జరిగిన దాడుల తర్వాత సింధు జలాల ఒప్పందాన్ని సమీక్షించాలన్న డిమాండ్ తెరపైకి వచ్చింది. అయితే, నాడు ఏం జరిగింది? సింధూ జలాలను పాక్‌కు కట్టబెట్టి ఆ నాటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ తప్పు చేశారా? అన్న ప్రశ్న ఈ మధ్య చాలా మందిలో రేకెత్తుతోంది. అవును. ఆయన 1960లో పార్లమెంట్ ఆమోదం లేకుండానే పాకిస్థాన్‌తో ఇండస్ జలాల ఒప్పందంపై సంతకం చేశారు. 1960 సెప్టెంబర్‌లో, ప్రపంచ బ్యాంక్ మధ్యవర్తిత్వంలో భారత్-పాకిస్థాన్ దేశాలు ఇండస్ వాటర్స్ ట్రీటీపై సంతకం చేశాయి. ఈ ఒప్పందం ప్రకారం, మూడు తూర్పు నదులు రావి, బియాస్, సుట్లెజ్ భారత్‌కు కేటాయించబడ్డాయి. మరోవైపు, మూడు పశ్చిమ నదులు ఇండస్, జీలం, చీనాబ్ పాకిస్థాన్‌కు దక్కాయి. తూర్పు నదులపై భారత్‌కు సంపూర్ణ హక్కులు దక్కగా, పశ్చిమ నదులపై మాత్రం పరిమిత హక్కులు మాత్రమే లభించాయి. వాటిని విద్యుత్ ఉత్పత్తి, నావిగేషన్ వంటి పనులకు ఉపయోగించుకోవచ్చుగానీ, పూర్తి స్థాయిలో వినియోగించుకోలేమని షరతు పెట్టబడింది. అంతేకాక, పాకిస్థాన్‌లో కొత్త సాగునీటి ప్రాజెక్టులు నిర్మించడానికి భారత్ 62 మిలియన్ పౌండ్లు (1960 విలువలో) ఆర్థిక సహాయం అందించింది. ఆ కాలంలోనే కాక, ఈరోజు కూడా విమ-ర్శకులు నెహ్రూ ఈ ఒప్పందాన్ని భారత పార్లమెంట్ అనుమతి లేకుండా సంతకం చేశారని అంటున్నారు. బీజేపీ



జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా దీన్ని నెహ్రూ చేసిన "భారీ పొరపాట్లలో ఒకటి" అని వివరిస్తూ, ఈ ఒప్పందం పార్లమెంట్‌లోకి రెండు నెలల తర్వాత మాత్రమే తీసుకురాబడిందని, అది కూడా కేవలం రెండు గంటల చర్చకు మాత్రమే పరిమితమైందని పేర్కొన్నారు. అలాగే, అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ దీన్ని "నెహ్రూ చేసిన అతిపెద్ద వ్యూహాత్మక తప్పిదాల్లో ఒకటి"గా అభివర్ణిస్తూ, ఇండస్ నదీ పరివాహక ప్రాంతంలోని 80% పైగా నీటిని పాకిస్థాన్‌కు వదులుకోవడం దేశ ప్రయోజనాలకు చేటు అని విమర్శించారు. నడ్డా ప్రకారం, నెహ్రూ దేశ ప్రయోజనాలను పక్కన పెట్టి వ్యక్తిగత ప్రతిష్ట కోసం పనిచేశారని ఆరోపించారు. అప్పట్లో ప్రతిపక్ష నేతలు కూడా తీవ్రంగా వ్యతిరేకించారు. కొందరు ఈ ఒప్పందాన్ని "రెండో విభజన" అని అభివర్ణిస్తూ, పాకిస్థాన్‌కు అతిగా లాభం చేకూర్చేలా నిర్లక్ష్యంగా కుదుర్చుకున్న ఒప్పందమని మండిపడ్డారు. పాకిస్థాన్ వ్యవసాయంలో 80 శాతం సింధు నదీ పరీవాహక ప్రాంతంపై ఆధారపడి ఉంది. ఇది దాని జీడీపీలో 20 శాతం అందిస్తుంది. దాని శ్రామిక శక్తిలో 40 శాతం మందికి ఉపాధి కల్పిస్తుంది. సింధూ జాలలను ఆపేస్తే నీటి కొరతతో గోధుమ, వరి, పత్తి వంటి పంటల ఉత్పత్తిపై ప్రభావం చూపుతుంది. ఆహార భద్రత, ద్రవ్యోల్బణం, జీవనోపాధికి ముప్పు కలిగిస్తుంది.

## సింధు నదీ వ్యవస్థ

సింధు నది టిబెట్ పీఠభూమిలో ఉద్భవించి పశ్చిమ దిశలో ప్రవహించి ఆ తర్వాత దక్షిణ దిశకు మళ్ళి భారత్, పాకిస్థాన్ దేశాల మీదుగా 3,180 కిలోమీటర్లు ప్రవహించి అరేబియా సముద్రంలో కలుస్తుంది. ఈ ప్రయాణంలో 5 పెద్ద ఉప నదులు.. చీనాబ్, జీలం, రావి, బియాస్, సట్లెజ్ నదులు సింధు నదిలో కలుస్తాయి. సింధు జలాల ఒప్పందం సింధు నది సహా మొదటి రెండు ఉప నదులను పశ్చిమ నదులుగా, తతిమా మూడు ఉప నదులను తూర్పు నదులుగా పేర్కొన్నది. సింధు నదీ వ్యవస్థలో మొత్తం ఆరు నదులు ఉన్నాయన్న మాట. మొత్తం 11.65 లక్షల చదరపు కిలోమీటర్ల పరీవాహక ప్రాంతం కలిగిన సింధు నదీ వ్యవస్థలో 60 శాతం పాకిస్థాన్‌లో, 22 శాతం భారత్‌లో పరీవాహక ప్రాంతం విస్తరించి ఉంది. మిగతాది టిబెట్‌లో (10 శాతం), ఆఫ్ఘనిస్తాన్‌లో (7 శాతం) ఉన్నది.



OWNED, PUBLISHED AND PRINTED BY **TIRUMALASHETTY RAMACHANDRA RAO**, PRINTED AT VAIBHAV ART PRINTERS, #11-5-419, RED HILLS, LAKADIKAPOOL, HYDERABAD500004, TELANGANA, PUBLISHED AT 6-1-628/4/7, MARKET ROAD, KHIRATABAD, HYDERABAD-4, TELANGANA EDITOR : **BOMMAKANTI SHRAVAN KUMAR**, RNI REGD NUMBER: APTEL/2008/26409, CELL: 9666711515, EMAIL: rhushinews@gmail.com; Corporate Office : H.No.: 1-10-216/A/15, Lane No 2, Brahminwada, Begumpet, Hyderabad - 500016, Telangana